మాష్టరు సి.వి.వి. నమస్కారం.          టి.యస్ శాస్త్రి

సత్య యోగాశ్రమం హైదరాబాదు.

**శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి గారు.**

మాష్టరు సివివి గారు ప్రవేశ పెట్టిన నూతన రాజ యోగ మార్గమున అచంచల విశ్వాసముతో 65 సంవత్సరములు సాధన నెరపిన శ్రీ రాజశేఖరుని కృష్ణ మూర్తి గారు, గుంటూరు జిల్లా , పల్నాడు తాలూకా లోని మోర్జంపాడు గ్రామంలో శ్రీ రాజశేఖరుని సుబ్బరామయ్య గారు, శ్రీమతి హనుమాయమ్మ, దంపతులకు 1929 లో జన్మించారు. వీరి తండ్రిగారు, తల్లి గారు మాష్టరు సివివి గారి యోగసాధకులే. వీరు విద్యాభ్యాసము చేసే వయస్సులోనే, 1947 వ సంవత్సరం లో పిడుగురాళ్ళ యోగాస్కూలు నిర్వాహకులు శ్రీ మారేళ్ళ బసవ శేషగిరి రావు గారి వద్ద యోగ ప్రవేశము చేసినారు, ఆనాటి నుండి కడు భక్తి శ్రద్ధలతో, గురుదేవులు బసవయ్య పంతులు గారి, మార్గ దర్శకత్వములో నియమ బద్ధత, క్రమ శిక్షణతో కూడిన యోగ సాధన చేస్తూ అనేక అలౌకిక అనుభూతులను పొందుతూ, మాష్టరుగారి యోగ మార్గమే ఏనాటికైనా సర్వ మానవ జాతిని ఉద్ధరింపగల మార్గమని, తమ వద్దకు వచ్చిన వారికి యోగ ఉద్దేశ్యమును వివరిస్తూ, ఉశ్చాహ వంతులైన అనేకమంది యువకులకు ప్రోశ్చాహమిచ్చి యోగ మార్గమున ప్రవేశపెట్టి, చివరి క్షణం వరకు, తాము నమ్మిన యోగ సాధనయే జీవిత పరమావధిగా భావించిన మహాత్ములు.

నా అధృష్టము కొలది వీరిది, నాది జన్మస్థలము ఒకే ఊరు అంతే కాదు, ప్రక్క ప్రక్క ఇండ్లు, ఒక్క చిన్న తెట్టే గోడ మాత్రమే అడ్డు. వీరు మా నాన్నగారి వద్ద ప్రాధమిక విద్యాభ్యాసము చేసినారు. నేను పుట్టినప్పటి నుండి నన్నెరిగిన వారు. వీరు చిన్న తనం నుండే అత్యంత సాత్విక స్వభావులు, నిజాయితీ , నిష్కపటులు,మృదుభాషి, పరోపకార స్వభాము, తాము నమ్మిన సిద్ధాంతమునకు కట్టుబడి, అనుభవ పూర్వకముగా ఆచరించి చూపించేడి వారు. అందు చేతనే వీరు గరపిన ఉపాధ్యాయ వృత్తిలో రాణించిన ఉత్తమ ఉపాధ్యాయులు, కేంద్రీయ విద్యాలయము ప్రిన్సుపాల్ గా పదవివిరమణ చేసియున్నారు.పదవీ విరమణ అనంతరంతాను నమ్మి ఆచరిచుచున్న సత్య యోగసాధనందు పూర్తికాలము నిమగ్నులై వారి గురు దేవులు బసవయ్యపంతులు గారి ఆదేశాలను, తు.చా తప్పక, సాధనలో అత్యంత ఉన్నతని సాధించిన మహాత్ములు, వీరి వివాహానంతరం 1951 లో వీరిభార్య శ్రీమతి అహల్య గారిని కూడా బసవయ్య పంతులుగారి వద్ద యోగ ప్రవేశము చేయించి దంపతులిద్దరూ క్రమం తప్పక సాధన సాగించు చున్నారు. వారి గురుదేవులు బసవయ్యగారు మాష్టరు యంయస్ గారి ఆదేశాను సారము స్థాపించి, నిర్వహించిన, పిడుగురాళ్ళ యోగాస్కూలును కొంత కాలము, నిర్వహించి యున్నారు. వీరి యోగమార్గ ధర్శకత్వము

నూటికి నూరుపాళ్ళు వారి గురుదే వుల మార్గదర్శకత్వమునకు సరిసాటిగా యుండేడిది. నేను ఈ యోగ మార్గములో రావడానికి నాచిన్నతనంలో ఇరుగుపొరుగు వారైన, వీరి తల్లి తండ్రిగారు, మరియు మాతల్లి గారని నేను నామ్మోడి వాడను. కానీ వీరు ఒకసారి రామగుండంలో మాయింట యోగ సమా వేశములకు హాజరైనారు, ఆ రోజు అక్కడవారు పొందిన యోగాను భూతులకు ఆశ్చర్యపడి నా చిన్ననాటి జీవిత సంఘటనలపై పున రాలోచన సాగించినారు, అప్పుడు వారు గ్రహించిన సంగతి నాఊహకు బిన్నంగా నాకు ఉపదేశము జరిగినది శ్రీ బసవయ్యపంతులుగారిచే నేను మాతల్లి గర్భఃములో ఉండగా జరిగినదని వారు భావించడం జరిగినది.* ఆవిషయము నాకు చెప్ప లేదు కాని వారు వ్రాసిన "మాష్టరు యమ్.బి యస్" పుస్తకములో ఉదహరించడం జరిగినది. నిజానికి వారు నాచిన్న తనలో జరిగిన సంఘటన ఆధారంగా వారు వ్రాసినా, నేను మొదటిసారిగా మాష్టరు సివివి గారి యోగ అవగాహన వీరి ద్వారానే జరిగినది. కనుక మాష్టరు యంబియస్ గారు పరోక్ష గురుదేవులైనా, యోగ అవగాహన కలిగించిన ప్రత్యక్ష గురువులు శ్రీ కృష్ణమూర్తి గారే, వీరి వద్దకు చాలా అరుదుగా ప్రార్ధన కు వేళ్ళేవాడిని. వెళ్ళిన ప్రతిసారి ఏదో ఒక క్రొత్తవిషయం నాకు బోధించేవారు. వీరి సూచనలు ఈ నాటికీ నా నిత్య ప్రార్ధనాలో భాగమై యున్నాయి. వీరు భౌతికములో లేని లోటు కనిపిస్తున్నా, కనిపించని వారి స్పర్శ ఎల్లప్పుడు మాకు ఉంటుందని, నమ్ముచున్నాము.

మాష్టరు సివివి నమస్కారం.

*(వారు ఊహించినది నేను విశ్వ శించడానికి కారణం, నాకు సరిగ్గా మూడు సంవత్సరాలు కూడా లేని వయస్సులో , మాష్టరు సివివి అని బయటకు ఉచ్చరించనరాదనే నిబంధన ఉన్న కాలంలో, నాకు ఆ ఫుటోలో ఉన్నవారు మాష్టరు సివివి అని ఎవరు చెప్పారో? ఆ ఫుటో కేదురుగా క్కూర్చొని మాష్టరు సి వి వి నమస్కారమని అనాలని మొదట ఎవరు బోధించారో? ఈ నాటికీ నాకు అంతుదొరకని విషయం కనుక నేను నమ్ముచున్నాను .అంతా మాష్టరు దయ.

మాష్టరు సి.వి.వి. నమస్కారం.